రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మంచినీటి పైప్‌లైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి


మంచినీటి పైప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 6, ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపో చంపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఊర్జిత విల్లాస్‌లో శనివారం మంచినీటి పైప్‌లైన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య, బాల్‌రాజ్, సర స్వతి మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, సంజీవగౌడ్, వెంకటేష్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ ఆర్టీసీ డిపోలో వన భోజనాలు


బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వహకులు

**మేడ్చల్, జనవరి 6, ప్రభాతవార్త :** మేడ్చల్ బస్‌డిపోలో ఉద్యోగులు వన భోజనాల కార్యక్రమాన్ని శుక్ర, శని వారాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మద్యాహ్న సమ యంలో డిపో ప్రాంగణంలో ఉద్యోగులు, సిబ్బంది భోజనాలు చేశారు. జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ రిజీనల్ మేనేజర్ ఖుస్రు శాఖాన్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ కవిత, మేడనచల్ డిపో మేనేజర్ సుధా కర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.


మూడుచింతపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య దృశ్యం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**వైద్యులు విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు**

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య**

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని డాక్టర్‌ను ఆయన హెచ్చరించారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనితీరును, రోగుల పరిస్థితితులను, హాస్పిటల్‌లో తగిన సౌకర్యాలు, 24గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటున్నారా లేదా, మందుల నిల్వల గురించిఆమెను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు చెప్పి సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. విధులు సక్రమంగ నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని, రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య వైద్యురాలును ఆదేశించారు. ఆయన వెంట మూడుచింతలపల్లి గ్రామ సర్పంచ జామ్ రవి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, పలువురు కూడ పాల్గొన్నారు.

**సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ**

దీనికి ముందుగా మేడ్చల్ జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నారాయణరావు మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. శనివారం సాయంత్రం ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆరోగ్యకేంద్రంలో వైద్యులు సమయ పాలన పాటించటం లేదని, ప్రత్యేక శ్రద్ద తీసుకోవటం లేదని అర్థం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వైద్యులు దమయంతి నుంచి విధులకు, సౌకర్యాలకు సంబంధించి రాతపూర్వకంగ ఆయన వివరణ తీసుకున్నట్లు సమాచారం. వైద్యులలో, సిబ్బందిలో మార్పులు రావాలని ఆయన సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించకుంటే తగు చర్యలు ఉంటాయని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నారాయణరావు స్పష్టం చేశారు.

## పట్టుకున్న డీజిల్ ట్యాంక్‌పై విచారణ


డీజీల్ ట్యాంకర్‌ను విచారిస్తున్న టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి డి.రామదాసు ఇతర అధికారులు

**బంట్వారం, జనవరి 06 (ప్రభాతవార్త) :** శుక్రవారం మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ట్యాంకర్ న ు పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన విషయం పాఠకులకు విధితమే. అయితే దీన్ని శనివారం టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి డి రామదాసు ఆధ్వర్యంలో బంటారం చేరుకొని సీజ్ చేసిన డీజిల్ ట్యాంకర్ న ు పరిశీలించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. ఈ వాహనం డ్రైవర్ లక్ష్మణ్‌ను విచా రించగా కిషోర్ బాబు యజమానిదని, ఈ డిజిల్ కర్ణాటకలోని కుంచవరం పెట్రోల్ బంక్ న ుండి తెచ్చినట్టు తెలిసిందన్నారు. ట్యాంకర్‌లో అక్రమంగా తరలిస్తున్న డీజిల్ 1750 లీటర్లు ఉన్నట్టు గుర్తించామన్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసినట్టు సివిల్ సప్లై అధికా రి తెలియజేశారు. ఈ విచారణలో డిటి రాధా పోలీస్ అధికారు లు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్



**కొడంగల్, జనవరి 6ప్రభాతవార్త** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కొడంగల్ కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ దాము కలిశారు. శనివారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్ స్‌లోని ఆయన స్వగృహంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పూలబొకెను అందించినట్లు దాము తెలిపారు.

## రేపు నిరుద్యోగులకు శిక్షణ-ఎంపికలు: ఎంపిపి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఈనెల 8న ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంపికలు నిర్వహిస్తున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్వామి రామా నందతీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ-హాస్టల్-బోజన వసతితో పాటు ఉద్యోగం కల్పిస్తారని తెలిపారు. ప్రభుత్వం దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియుజికెవై) ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత, ఆసక్తి కల్గిన గ్రామీణ ప్రాంత అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. సోమవారం జరిగే ఇంటర్వ్యూలకు నిరుద్యోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**తూంకుంట మున్సిపాల్టీని సందర్శించిన వైనం పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య**


ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదును పరిశీలించిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, కమిషనర్

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంను కలెక్టర్ సందర్శించి ప్రజా పాలన కార్యక్రమం చివరి రోజున సందర్శించి అందిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయటాన్ని కూడ ప్రత్యేకంగ పరిశీలించారు. దీనిలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య కూడ పాల్గొన్నారు. ప్రజా పాలనలో వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను కలెక్టర్ గౌతమ్ డాటా ఎంట్రీ ఆపరేటర్ల వద్ద ఉండి ప్రత్యేకంగ పరిశీలించారు. ప్రజలు ధరఖాస్తులను తీసుకవచ్చి ఎలా నింపారు. ఎలాంటి పత్రాలు జత చేశారు. వాటి వివరాలను కూడ అక్కడ ప్రజలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్దిదారులకు వచ్చె ఆరుపథకాల గురించి వివరించారు. ఆ తరువాత ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలలో నిర్వహిస్తున్న సభలలో వచ్చిన ప్రతి ధరఖాస్తులను క్షుణ్ణంగ పరిశీలించి వివరాలను జాగ్రత్తగ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. గత డిసెంబరు 28నుంచి ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజా పాలనలో వచ్చిన ధరఖాస్తులకు సంబంధించి డాటా ఎంట్రీ ఆపరేటర్లు పరిశీలించి పూర్తి సమాచారాన్ని జాగ్రత్తగ నమోదు చేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ జాగ్రత్తగ, అప్రమత్తంగ ఉండాలని అన్నారు. ప్రజా పాలనలో ధరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, మొబైల్‌నెంబర్లతో పాటు ధరఖాస్తుదారులు నింపిన సమాచారాన్ని ఆపరేటర్లు ఎంట్రీ చేసి అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ ధరఖాస్తులు ఈ నెల 6వ తేదీ నుంచి 17వ తేదీలోగా దరఖాస్తులను వివరాలను ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అభయ హస్తం కింద ధరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగ షిఫ్టుల్లో ప్రతి రోజు ఆపరేటర్ డేటాను ఎంట్రీ చేయాల్సి ఉంటుందని, ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి తప్పులు లేకుండ చూడాలని ప్రతి ధరఖాస్తు ఫారం ఆన్‌లైన్‌లో తప్పకుండ నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ప్రజాపాలనలో ధరఖాస్తుల స్వీకరణ ఎలాంటి ఇబ్బందులు లేకుండ ప్రజల నుంచి స్వీకరించామని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో పూర్తి స్థాయిలో విజయవంతమైందని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతాయి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పాపిరెడ్డిగూడలో ప్రజాపాలన ముగింపు కార్యక్రమం
- హాజరైన మాజీ ఎమ్మెల్యే, జడ్పీటీసీ, మాజీ జడ్పీటీసీలు


ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జనవరి 6, (ప్రభాతవార్త) :** నియంత పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా చివరి రోజు అయిన శనివారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిరిలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మహానీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన శిబిరానికి చేరుకున్న ఆయన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం నియంత పాలన కొనసాగించిందని, నిజమైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పతకాలు అందజేయలేకపోయిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా చూస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు పొందేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగకుండా నేరు అందజేయాలనే సంకల్పంతోనే ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం గ్రామం గురించి మాట్లాడుతూ... ఈ గ్రామం మా అత్తగారి ఊరు అని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మంచి పరిపాలన అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పేద ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుందని, అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకోరుల భరతం పడతాం..!


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**ప్రభుత్వ స్థలాలపై కన్నేస్తే గుడ్లు పీకి వేలాడదీస్తాం.. తాండూరు ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తాం ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి**

**తాండూరు, జనవరి 6, ప్రభాతవార్త :** అక్రమార్కులు ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడితే వారి భరతం పడతామని ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి హెచ్చరించారు. అవసరమైతే అక్రమార్కులను తాండూరు ప్రాంతం నుండే తరిమికొడతామని ఘాటుగా మాట్లా డారు. శనివారం తాండూరు పట్టణంలోని విజయవిద్యాలయ స్కూల్ 34వ వార్డుకు సంబంధించి ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సోమశేఖర్ వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు వార్డులో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను పరి రక్షించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వార్డు పరిధిలోని డ్వాక్రా భవనం నిర్మాణ స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేయాలని భవన నిర్మాణాన్ని అడ్డుకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా వార్డులో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి వార్డు ప్రజలకు ఉపయేగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. అయితే, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అక్రమార్కులకు ఘాటైన తీరులో చురకలువేశారు. ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడితే వారి భరతం పడతామని హెచ్చరించారు. అవసరమైతే వారిని తాండూరు నుండే తరమికొడతామన్నారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వ స్థలాలపై కన్నెత్తి చూస్తే వారి కండ్లు పీకి వేలాడదీస్తామని ఘాటుగా హెచ్చరించారు. తాండూరు ప్రాంతంలో అవినీతికి తావులేకుండా సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాలపై అపోహాలు నమ్మవద్దని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. ప్రజా పాలన నిరుపేద ప్రజలకు వరంగా మారనుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నతో పాటు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన


శామీర్‌పేటలోని ఇఎస్‌ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌కు ప్రభుత్వం అద్దె చెల్లించకపోవటంతో భవనానికి తాళం వేయటంతో ఆందోళన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త** శామీర్‌పేటలోని ఇఎస్‌ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ భవనానికి సంబంధించి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవటంతో యజమాని తాళం పెట్టటంతో కార్మికులకు, పేషంట్లకు ఇబ్బందిగా మారిందని సిఐటియు, కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం శామీర్‌పేట ఇఎస్‌ఐ డిస్పెన్సరీ హాస్పిటల్‌ను సిఐటియు నాయకులు, కార్మికులు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. అయితే ఈ హాస్పిటల్ ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్నందున గత 22నెలల నుంచి అద్దె చెల్లించటం లేదని ఎన్నిసార్లు కార్యాలయం చుట్టు తిరిగినా స్పందన లేదని ఇంటి యజమాని అంటున్నారని సిఐటియు నాయకులు, కార్మికులు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి హాస్పిటల్‌కు తాళం వేసి ఉందని పేషంట్లు వచ్చి వెళుతున్నారని మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇఎస్‌ఐ హాస్పిటల్‌కు అద్దె చెల్లించి పేషంట్లకు ఆరోగ్యసేవలు అందించేలా చూడాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై శామీర్‌పేట పోలీస్ సిఐకి కూడ రాతపూర్వకంగ ఇవ్వటం జరిగిందని, యజమానితో మాట్లాడుతామని అన్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు కూడ స్పందించి ఇంటి యజమానికి అద్దె చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికులు ఈ హాస్పిటల్‌కు వచ్చి ఆరోగ్యసేవలు పొందటం జరుగుతుందని దీనికి తాళం ఉండటంతో మూడు రోజుల నుంచి ఆరోగ్యసేవలు నిలిచిపోయినట్లు తెలిపారు. దీనిలో ఎం.కిష్టప్ప, గణేశ్, గంగిరెడ్డి, స్వామిరెడ్డి, పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.


అధికారులకు,ఆపరేటర్లకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## దరఖాస్తుల వివరాలను తప్పులు లేకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

**కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు సూచన**

**పరిగి, జనవరి 6, ప్రభాతవార్త** ప్రజాపాలలో భాగంగా డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6వరకు ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం పరిగి మండల కేంద్రంలోని మున్సిపల్ ఎంపిడివో కార్యాలయాతోపాటు స్థానిక శ్రీసాయి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం నాటికి ముగుస్తున్న సందర్భంగా ప్రజలనుంచి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈ నెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యతతో భద్రపరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలు సేకరించాలని సూచించారు. ఫోను, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నెంబర్లు పక్కాగా నమోదు చేయాలని రోజుకు రెండు షిప్టులలో పది మంది చొప్పున పగలు రాత్రి పనిచేసి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ లింగ్యానాయక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్


వివరాలను వెల్లడిస్తున్న సీఐ రామకృష్ణ, బంట్వరం ఇంచార్జ్ ఎస్ఐ సంతోష్‌కుమార్

**ధారూర్, జనవరి 6 ప్రభాతవార్త** గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. శనవారం సిఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం విశ్వాసనీయమైన సమాచారం మేరకు కోట్‌పల్లి ఎస్సై స్రవంతి బట్వారం ఏఎస్ఐతో కలిసి బొప్పరం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేయగా వారివద్ద 500 గ్రాముల ఎండు గంజాయి లభించింది. వ్యక్తులను విచారణ చేయగా కర్ణాటక సరిహద్దులోగల జీన్‌వర్ద గ్రామానికి చెందిన సుభాష్, అనిల్‌కుమార్‌లు గంజాయి బీదర్‌నుంచి తక్కువ ధరకు తెచ్చి సమీప గ్రామాలలో వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా మత్తు పదార్థాలను అమ్మినా వినియోగించినా మా దృష్టికి తీసురావాలని అటివ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రామకృష్ణ తెలిపారు.

## ప్రజాపాలనలో ముగిసిన దరఖాస్తులు


ప్రజాపాలన దరఖాస్తులు చేసుకుంటున్న ప్రజలు

**రంగారెడ్డిప్రతినిధి, జనవరి06, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసింది. గత నెల28న ప్రారంభమైన కార్యక్రమం శనివారం వరకు అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల వారీగా ప్రజల వద్ద నుండి అధికారులు దరఖాస్తు స్వీకరించారు. చివరి రోజు పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. గడువు ముగియడంతో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున అప్లికేషన్లు వచ్చి ఉండవచ్చని ప్రభుత్వ వర్గలు ప్రాథమికంగా అంచన వేస్తున్నారు. మహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లకోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. దరఖాస్తును ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. ఈ ప్రక్రియను ఈ నెల17వరకు పూర్తిచేయాలని ఇప్పటికే అదేశాలు జారి చేసింది. డాటా ప్రాసెసింగ్ పూర్తయిన అనంతరం ఆరు గ్యారంటీల లబ్దిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు తెలుస్తుంది.

## అభయహస్తం దరఖాస్తులు 6,911, రేషన్‌కార్డుల కోసం 2,360 దరఖాస్తులు

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీలో ప్రజా పాలన కార్యక్రమంలో మొత్తం అభయహస్తం పథకాల కోసం 6,911దరఖాస్తులు, రేషన్‌కార్డుల కోసం 2,360దరఖాస్తులు అందినట్లు తూం కుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్ పేర్కొన్నారు. శనివారంతో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ము గిసింది. శనివారం మాత్రం చివరి రోజున 16వార్డులలో 20కౌంటర్ల ద్వారా అభయహస్తం పథకాలకు 817దరఖాస్తులు రాగ రేషన్‌కార్డుల కోసం 508దరఖాస్తులు అందినట్లు తెలిపారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. ఇక ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి డాటా ఎంట్రీ చేయనున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వలసకూలి మృతి

**నందిగామ, జనవరి 6, ప్రభాతవార్త** బతుకుదెరువు కోసం బీహార్ రాష్ట్రంనుంచి వలస వచ్చిన ఓ కార్మికులు (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన నందిగామ మండలం చాకలి ధనిగుట్ట తండాలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. తండావాసులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన బిహారి కుమార్ (27) స్థానిక చాకలి ధనిగుట్టతండాలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ కొత్తూరు మండలం ఇనుముల నర్వ శివారులోని కేడిఎల్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం బిహారి కుమార్ కోసం తన తమ్ముడు హరిలాల్ బిన్ ఇంటితలుపు తట్టగా లోపల గడి పెట్టి ఉండడాన్ని గమనించారు. అనంతరం అనుమానంతో తలుపులు ధ్వంసం చేసి చూడగా పైకప్పుకు ఉరివేసుకుని వేలాడినట్టు చెప్పారు. సంఘటనా స్థలాన్ని నందిగామ ఎస్ఐ గోపాలకృష్ణ సందర్శించి పరిశీలించారు. ఈ సంఘటన విషయమైన తమ్ముడు హరిలాల్ బిన్ ఫిర్యాదు మేరకు నందిగామ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, జనవరి 6. ప్రభాతవార్త:** పాలకులు ఎవరైనా పార్టీలు ఏవైనా అధికారంలో ఉన్నప్పుడు మానవీయ కోనంలో ఆలోచించి ప్రజలకు సుపరిపాలన అందించాలని మహేశ్వరం శాసనసభ్యులు మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ ప్రాంగనంలో జరిగిన కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ పథకం కింద మంజూరైన 108 చెక్కులను స్తానిక ఎంపిపి మందజ్యోతి, జెడ్పిటిసి బొక్క జంగతారెడ్డిల తో కలిసి లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్, ఎంపిడిఓ వెంకట్రాములు, వైస్ ఎంపిపి జి శమంతకమని, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్‌తోపాటు ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష గడువు పొడిగింపు

**మొయినాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల్లో (బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఒసి) విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే ప్రవేశపరీక్ష టిజిటిజిసిఈటి 2024కు దరఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీ ఈ నెల 6 నుంచి 20వ తేదీ వరకు పొడిగించినట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న బాల బాలికలు వెంటనే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అర్హులైన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఒసి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డా.శారదా వెంకటేష్ తెలిపారు.

## దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం


ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 6,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ప్రజా పాలన ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంబమైంది. గత వారం రోజుల నుంచి గ్రామాల్లోని ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు, తహసీల్దారు విజయ్‌కుమార్‌లు తెలిపారు. ప్రజల నుంచి తీసుకున్న ప్రతి దరకాస్తును ఆన్‌లైన్ చేయనున్నట్లు వారు వివరించారు. ఆన్‌లైన్ చేసిన దరకాస్తులు ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## తారురోడ్డు నిర్మాణంతో రహదారి సమస్యతీరింది

### సర్పంచ్ నిర్మలమహిపాల్‌రెడ్డి

**పూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :** గ్రామానికి తారురోడ్డు నిర్మించడంతో ప్రధాన రహదారి సమస్య తీరిందని సర్పంచ్ చింతకింది నిర్మలమహిపాల్‌రెడ్డి అన్నారు.శనివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్‌నుండి రేగడి మామిడిపల్లి గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న బిటిరోడ్డు పనులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూమండలంలోనే మారుమూల గ్రామంగా పేరున్న రేగడి మామిడిపల్లికి రోడ్డులేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని గుర్తుచేశారు.ఈ సమస్య పరిష్కారంకోసం గతంలో తాము మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి దృష్టికితేగా చెన్‌గోముల్ నుండి బాల్‌రావు పల్లి మీదుగా రేగడి మామిడిపల్లి గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్లమేర బిటిరోడ్డు నిర్మాణంతో పాటు, వంతెన నిర్మాణానికి సుమారు రూ.2.85కోట్ల నిధులు మంజూరీ చేయించారని వివరించారు. మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, నాయకులు అంజిరెడ్డి,రుక్మారెడ్డి,గోవార్ధన్‌రెడ్డి,ప్రవీణ్ పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఘట్‌కేసర్‌లోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి-ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి 2024 సంవత్సరం కాలమానికను సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. రెడ్డి కులస్థుల సంక్షేమానికి అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్టా జనార్ధన్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మిడి అనురాధ, సింగిరెడ్డి సాయిరెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సంఘం మాజీ అధ్యక్షులు కొమ్మిడి రాఘవరెడ్డి, కొంతం రాంరెడ్డి, సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు


పూడూరు మండలం అంగడి చిట్టంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ జయమ్మదాస్ తదితరులు


పజా పాలనలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్న కృష్ణంరాజు, కౌన్సిలర్ సాయప్రసన్న


మేడ్చల్‌లోని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

# చివరి రోజు దరఖాస్తుల స్వీకరణ

### ఆరు గ్యారంటీలను అర్హులకే అందిస్తాం

**చేవెళ్ల, జనవరి 6 ప్రభాతవార్త :** ఆరు గ్యారంటీలను అర్హులైన అందరికీ అందిస్తామని చేవెళ్ల గ్రామ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంను నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలను అందిస్తామని తెలిపారు. ప్రజలు అందించిన దరఖాస్తులను త్వరలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వెల్లడించారు. సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్, ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పూడూరులో..

**పూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు 6గ్యారంటీల అమలుకోసం దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ జయమ్మదాస్ పేర్కొన్నారు.అభయాస్తం కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల అమలుకోసం శనివారం పూడూరు మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారులనుండి దరఖాస్తులను స్వీరించారు. ఎంపిటిసి నాగమణి విఠలయ్య, తహశీల్దారు రమాదేవి,మాజీ ఉప సర్పంచ్ రవి, చెన్నయ్య, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### పేద ప్రజల కోసమే ఆరు గ్యారంటీ పథకాలు

**కొడంగల్ రూరల్, జనవరి 6 (ప్రభాత వార్త):** ప్రభుత్వం పేద ప్రజల కోసమే ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, మున్సిపల్ కౌన్సిలర్ సాయిప్రసన్న అన్నారు. శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో అధికారులు నిర్వహించిన ప్రజాపాలనలో వారు పాల్గొన్నారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్కప్ప, రమేశ్‌బాబు, దస్తప్ప, అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, జనవరి 6, ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమం చివరిరోజు శనివారం ముగిసింది. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో 23 వార్డుల్లో ఆఖరిరోజు ప్రజాపాలనలో ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో ఎంతో మంది ధరఖాస్తు చేసుకున్నారని కాంగ్రెస్ యూత్‌నాయకుడు లక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దోమలో..

**దోమ,జనవరి 6 ప్రభాతవార్త.** మండలములో అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమములో బాగంగ మండలంలోని ప్రజలు బారిగా దరఖాస్తులు అందజేశారు.గత నెల 28 తేది నుండి ప్రారంభమైఈ నెల 6 వరకు దరఖాస్తులు స్వీకరణ జరిగింది.తెల్లరేషన్ కార్డులు ఉన్న లబ్దిదారులు ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులవుతారు.మండలములో బారీసంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు మండల అదికారులు తెలియజేస్తున్నారు. దోమలో గతంలో 1048 తెల్లరేషన్ కార్డులు ఉండగా శనివారం నాటికి 1413 దరఖాస్తులు వచ్చినట్లు దోమ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయములో అందించగా దరఖాస్తుల కంప్యూటర్‌లో ఎంట్రిచేసేందుకు సిబ్బందికి శిక్షణ పొందుతున్నారని వారు తెలిపారు.ప్రజలు ఉత్సాహంతో దరఖాస్తులు అందించారని ప్రభుత్వం అందరికి లబ్దిపొందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు.

## ప్రతిభను వెలికి తీయడానికే సైన్స్ ఫెయిర్

### సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరీరవీందర్

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతోనే విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభాపాటవాలు వెలికి వస్తాయని షాబాద్ సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరరవీందర్ తెలిపారు. శనివారం షాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్‌లతో కలిసి వెలిసి వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర పరిశోధన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవాళికి ఉపయోగపడే విధంగా ప్రకృతికి నష్టం కలగకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలని ఇచ్చే వాటిని కనుగొనాలని విద్యా ర్థులకు సూచించారు. రేటి భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు పలు అంశాలపై తయారు చేసిన ప్రాజెక్టులు, వాటి ఉపయోగాలను అందరికి వివరించారు. ఈకార్యక్రమంలో షాబాద్ బాలుర, బాలికల, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు వెల్స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ప్రధానోపాధ్యాయులు గోవింద్, యామిని, కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ,విజ్ఞాన ప్రదర్శనలో ప్రాజెక్టులను వివరిస్తున్న విద్యార్థులు


రజక భవన నిర్మాణంకు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, తదితరులు

## రజక భవన నిర్మాణంకు తమవంతు కృషి

### చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి

**చేవెళ్ల, జనవరి 6 ప్రభాతవార్త :** రజక భవన నిర్మాణంకు తమవంతు కృషిచేస్తున్నట్లు చేవెళ్ల గ్రామ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో రజక సంఘం భవన నిర్మాణం కోసం చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డిల స్వంత నిధులు రూ.25లక్షలతో భవన నిర్మాణంకు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి మాట్లాడుతూ... రజకులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ముందు సాగాలని తెలిపారు. చేవెళ్ల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు హరికృష్ణ, మల్గారి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి,యువజన సంఘం కాంగ్రెస్ నాయకులు మద్దెల శ్రీనివాస్,మాజీ వార్డులు సభ్యులు శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, వినోద్‌కుమార్, కాలనీ వాసులు మంగలి కుమార్, చాకలి పెంటయ్య, చాకలి మల్లేష్,శివకుమార్, పాండు, బాలు, వెంకటేష్, వెంకటయ్య, పెంటయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, శేఖర్, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలు ఎంతో అవసరం : ఏసిపి


స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఏబివిపి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి

**మొయినాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** నేటి యువతకు క్రీడలు ఎంతో అవసరమని చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబివిపి) మొయినాబాద్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజనోత్సవాలు కెజి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల ఏసిపి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నేటి యువత మత్తు పానీయాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలా జరగకుండా ఉండాలంటే మానసిక, శారీకంగా ధృఢంగా ఉండేందుకు క్రీడలతోనే సాధ్యపడుతుందని అన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల కోసం పని చేయాలని అన్నారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర ముందంజలో ఉండాలని, స్వామి వివేకానంద పది మందిని ఇస్తే దేశ చరిత్రనే మారుస్తాం అని చెప్పారని ఆయన గుర్తు చేశారు. మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానందకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించిన ఆయన క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని సమానంగానే స్వీకరించాలని అన్నారు. ఓటమి పాలైతే అది గెలుపునకు నాంది అన్నట్లు భావించి ముందుకెళ్లాలని, అంతే గానీ కుంగిపోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహానగర అధ్యక్షుడు డా.రావుల కృష్ణ, దేవరాల రాకేష్, పలు గ్రామాల నుంచి హాజరైన క్రీడా బృందాలు పాల్గొన్నాయి.

## సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా శిల్పవల్లి బాధ్యతల స్వీకరణ

### పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

### ప్రజల సమస్యలు పరిష్కరిండమే లక్ష్యం

### సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా శిల్పవల్లి సూచన




**చేవెళ్ల, జనవరి 6, ప్రభాతవార్త** సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా శిల్పవల్లి శనివారం భాధ్యతలు స్వీకరించారు. హైదరబాద్ సీటీ పోలీస్ అడ్మిన్ డిసిపిగా విదులు నిర్వహిస్తున్న శిల్పవల్లి బదిలీపై సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా ప్రభుత్వం బదిలీ చేసింది. సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా నరసింహ, రాజేంద్రనగర్ డీసీపీగా శ్రీనివాస్,సైబారాబాద్ ఉమెన్ సేఫ్టీ డీసీపీగా సృజన కర్ణం, మేడ్చల్ ఎస్ఓటి డీసీపీగా శ్రీనివాస్ దన్నరవులు బాద్య తలు స్వీకరించారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీగా బాద్యతలు చేపట్టిన శిల్పవల్లి మార్యాద పూర్వకంగా కమీషనర్ మహంతిని కలిశారు. పోలీసులు సమర్దవంతంగా నిర్వహించాలని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ శిల్పవల్లి సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో సమస్యలను పరిష్కరించాలని, ప్రజలు చేసిన పిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు చోరవతీసుకో వాలన్నారు. సైబరాబాద్ క్రైమ్స్‌లో పనిచేస్తున్న పోలీసులు ప్రతి పిర్యాదును తీసుకుని, పరిష్కరించాలన్నారు. పోలీసులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తిసుకుంటామన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఇంటింటికి రాములవారి అక్షింతలు

**కొత్తూర్, జనవరి 6, ప్రభాతవార్త :** అయోధ్య రాముల వారి అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమం జోరుగా జరుగుతుంది. ఈనెల 22న శ్రీఅయోధ్య రామ్‌లీలాలో శ్రీరాములవారి విగ్రహ ప్రాణప్రతిష్టాపన సందర్భంగా శనివారం ఇంటింటికి తిరిగి శ్రీరాములవారి అక్షింతలను ఆహ్వానం పత్రిక, అక్షింతలను ఇంటింటికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అయోధ్యలో గత 500 సంవత్సరాలుగా శ్రీరామ మందిరం నిర్మాణం కొరకై ఎదురుచూస్తున్న భారతీయుల కళ ఈనెల 22వ తేదీతో తీరనున్నది. మీకు చేరిన రాములవారి అక్షింతలను తమ తమ ఇళ్లలో దేవుని వద్ద ఉంచి ఈనెల 22న సాయంత్రం 5దీపాలకు మించి ఎన్నైనా దీపాలు వెలిగించి నిష్టగా పూజించి రాములవారి అక్షింతలను తమ తమ కుటుంబ సభ్యులు తలపై వేసుకుని భవంతుని మనసారా ప్రార్థించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవేందర్‌యాదవ్, నాగరాజుచారి, నాగరాజుశర్మ, వడ్ల విష్ణుచారి, రవినాయక్, శ్రీనివాస్‌చారి, శేఖర్‌గౌడ్, నాగరాజుశర్మ, రవియాదవ్, రాజుయాదవ్ ఉన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## రెండు తెలుగు రాష్ట్రాల ఉద్యోగ సంఘాలు ఒకటిగా ఉండడం అభినందనీయం

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**మొయినాబాద్, జనవరి 6 ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలు ఒకే సంఘంగా కొనసాగడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఇలా ఒకటే సంఘంగా ఉండడం వల్ల ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎస్సీ, ఎస్టీ సహకార శాఖ ఉద్యోగుల కేంద్ర సం ఘం ఉమ్మడి నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భగా స్పీకర్ ప్రసాద్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల ఉద్యోగ సంఘాలు ఒకటిగా కలిసి ఉండేవిధంగా కృషి చేసిన ఉమ్మడి అధ్యక్షుడు డాక్టర్ డి.భీంరాజ్‌ను, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ టాండన్ మొత్తం కార్యవర్గాన్ని, ఉద్యోగులను అభినందించారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు సూచనలు చేశారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ భీంరాజ్, కార్యదర్శి ఎస్.శ్రీరామ్, ఉపాధ్యక్షుడు మాలోత్ వాల్యా నాయక్, బి.వసంత, అంబర్ సింగ్, కె.రవీందర్, బి రాము పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం నుంచి అధ్యక్షులు ఏ.రవీందర్, కార్యదర్శి పాకాల యాదగిరి, కోశాధికారి భూక్యా రాజు, అసోసియేట్ అధ్యక్షుడు ఏ.నరేందర్, బి.శ్రీనివాస్ రాజ్, ఉపాధ్యక్షులు కె.మల్లేష్, డి.రేణుక, శశాంక్, సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఘనంగా పల్లకిసేవ పూజలు


యంనంపేట్ శ్రీ రంగనాయక స్వామి పల్లకిసేవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ రంగనాయక స్వామి ఆలయంలో శనివారం జరిగిన పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పురాతనమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, ఆలయ ఈవో ఎల్. భాగ్య లక్ష్మి, కౌన్సిలర్లు నర్రీ ధనలక్ష్మికాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాల్‌రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు జి. బాలేశ్ కురుమ, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, బి.జగన్‌మోహన్‌రెడ్డి, అబ్బవతి నర్సింహ, బొక్కా బుచ్చిరెడ్డి, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీని కలిసిన ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి డీసీపీగా బాధ్యతలు చేపట్టిన పివి. పద్మజారెడ్డిని శనివారం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి కలిశారు. మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ బదిలీ కావడంతో పద్మజారెడ్డి నూతన డీసీపీగా వచ్చి కారా ్యలయంలో బాధ్యతలు స్వీకరించడంతో సీఐ మహేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా వెళ్లి ఆమె పుష్పగుచ్చం అందించి పూల మొక్క ఇచ్చారు. పద్మజారాణి 2010 సంవత్సరంలో మల్కాజ్‌గిరి ఎసిపిగా పనిచేశా రని తెలిపారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి, భద్రతలపై చర్చించారు.


డీసీపీ పద్మజకు పూలమొక్క అందజేస్తున్న ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

## యువ నాయకుడు వినోద్ పార్టీని తీరని లోటు

### జడ్పీవైస్ చైర్మన్‌ఈట గణేష్


వినోద్ అంత్యక్రియలో కనీటివీడ్కోలు పలికిన జనం

**నందిగామ, జనవరి 6, ప్రభాతవార్త** నందిగామ మండలం చాకలి ధనిగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తండాకు చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు జటావత్ వినోద్ నాయక్(28) శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసే వినోద్ మృతి చెందాడని సమాచారం తెలిసిన జెడ్పీవైస్ చైర్మన్ ఈటగణేష్ హుటాహుటిన షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి చేరుకుని జరిగిన ఘటనపై అక్కడున్న కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసే వినోద్ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. వినోద్ కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. వినోద్ మృతి పట్ల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై గోపాలకృష్ణ ఆద్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జెడ్పీవైస్ చైర్మన్ వెంట సర్పంచ్ జటావత్ రాజునాయక్, బిఆర్ఎస్ నాయకులు రాందాస్, జాంపా, వార్డు మెంబర్లు గణేష్, కారోబార్ శ్రీను నాయక్, తదితరులు ఉన్నారు.

## ముగిసిన ప్రజాపాలన దరఖాస్తులు గడువు

**కొత్తూర్, జనవరి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల గడువు శనివారంతో ముగిసింది. కొత్తూర్ పురపాలకతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మొత్తం 10,271దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీలో 4011దరఖాస్తులు చేరాలని మున్సిపాల్ కమిషనర్ అన్నారు. మండలంలోని గ్రామాల్లో మొత్తం 62060దరఖాస్తులు అందాయని ఎంపీడీవో శరత్‌చంద్రబాబు అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ.... ఆన్‌లైన్ ప్రక్రియ సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు.


ఎంపీడీవో కార్యాలయంలోదరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న దృశ్యం

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



సోమేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 6, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు జరుగనున్న సోమన్న జాతర ఉత్సవాల ఏర్పాట్లను శనివారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా కళ్యాణోత్సవానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ శాఖ, ఎస్ఐలు సుభాష్, శశికాంత్‌లకు తగు సూచనలు చేశారు. లైటింగ్, శానిటేషన్ ఏర్పాట్లు సైతం చేయనున్నట్లు కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, ఆలయ కమిటి అధ్యక్షులు రాగం కుమార్, రాగం శ్రవణ్, బైకాన్ లక్ష్మీనారాయణ, చాకలి నర్సింహా, వనం చిన్న మహేష్, ఖాజా, మల్లికార్జున్, వాసుదేవ్, శ్రీను, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శిలా ఫలకం లేకుండా హైమాస్ట్ లైట్లను ఎలా ప్రారంభిస్తారు

**-గ్రామ పంచాయతీ పాలకవర్గంపై మాజీ సర్పంచ్ ఆగ్రహం**

**శివ్వంపేట, జనవరి5 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన శివ్వంపేటలోని నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ప్రభుత్వ నిధులు 20 లక్షలతో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ హైమాస్ట్ లైట్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పేరిట శిలా ఫలకం లేకుండా ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శివ్వంపేట మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త శనివారం విలేకరులతో మాట్లాడుతూ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం రాత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఎల్ ఈడీ హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ప్రోటోకాల్‌ను ధిక్కరించి లైట్లను ఎలా ప్రారంభిస్తారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా శనివారం శివ్వంపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాకుండా రైతు వేదిక వద్ద ఎందుకు నిర్వహిస్తున్నారని, దీనిపై వేదికగా సమాధానం చెప్పాలని, కార్యక్రమాలు నిలదీసిన విషయాన్ని స్రవంతి నవీన్‌గుప్త గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## మంత్రి దామోదరను కలిసిన శివ్వంపేట మాజీ సర్పంచ్



మంత్రి దామోదర రాజనర్సింహను సన్మానిస్తున్న నవీన్‌గుప్త

**శివ్వంపేట, జనవరి6 ప్రభాతవార్త:**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం మండల కేంద్రమైన శివ్వంపేట మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రుస్తుంపేటలో నిర్వహించిన అభయహస్తం కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌గుప్త తన అనుచరులతో కలిసి మంత్రిని ఘనంగా సన్మానించారు. మంత్రి దామోదర రాజనర్సింహతో మాజీ సర్పంచి కాసేపు ముచ్చటించడం జరిగింది. శివ్వంపేట మండలం మరింత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్రవంతి నవీన్‌గుప్త మంత్రికి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ తప్పకుండా తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం వెంకటేష్, వారాల గణేష్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, శేరిపల్లి నరేష్, బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, వర్రె మల్లేష్, ఇసారపు రాజుగౌడ్, ప్రభులింగం, వంజరి నాగభూషణం, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, సోను తదితరులు ఉన్నారు.

## డబుల్‌బెడ్‌రూంలు పూర్తి చేసి ఇవ్వండి

**-ఆర్డీవోకు బిజెపి నాయకుల వినతి...**




వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్, జనవరి6, ప్రభాతవార్త**
హుస్నాబాద్‌లో గత ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించి లబ్దిదారులకు అందజేసిన డబుల్‌బెడ్‌రూంలను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి వారికి అందజేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు అన్నారు. శనివారం రోజున బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో సమీకృత భవన కార్యాలయంలో ఆర్డీవో బెన్‌షాలోమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన 4వ బ్లాక్‌లో దాదాపు 100 డబుల్‌బెడ్ రూంలకు ఫ్లోరింగ్, కిటికీలు, బాత్‌రూంలు, డోర్లు, కరెంట్, నీటి వసతి లాంటి సౌకర్యాలు కేటాయించకపోవడంతో ఆ ఇండ్లు వచ్చిన లబ్దిదారులు కిరాయిలకు ఉంటూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందామనే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి వారికి సహకరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తగరం లక్ష్మన్, రాంప్రసాద్, వేల్పుల నాగార్జున, పోలోజు రాజేందర్, వెంకటేష్ , భూశంకరాచారి, లక్ష్మయ్య, పచ్చిమట్ల శ్రీధర్, వొద్దురాల అశోక్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**బెజ్జంకి, జనవరి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన లత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుబిరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగే సతీష్, సహాయ కార్యదర్శి గుబిరె చంద్రం, ఉపాధ్యక్షులు అంతటి రాకేష్, గుబిరే హరిప్రకాస్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడుముక్కలను కలపండి మంత్రిగారూ..!

**-మంత్రి పొన్నంకు విన్నవించిన గిరిజనసంఘాల జేఏసి చైర్మన్ భీమాసాహెబ్**

**హుస్నాబాద్, జనవరి06, ప్రభాతవార్త**
అక్రమంగా అన్యాయంగా ఈ ప్రాంతాన్ని మూడుముక్కలుగా విభజించిన గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఈ మూడు ముక్కలను కలుపుతూ ఒక్కటిగా చేయాలని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి గిరిజనసంఘాల జేఏసి చైర్మన్ భీమాసాహెబ్ కలిసి విన్నవించుకోగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. శనివారం నాడు హుస్నాబాద్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నంను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో భీమాసాహెబ్ మాట్లాడుతూ హుస్నాబాద్, కోహెడ మండలాలను విభజించిన అనంతరం హుస్నాబాద్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండలంగా అక్కన్నపేట మండలాన్ని కూడా సిద్దిపేట జిల్లాలోనే చేర్చారని చెబుతూ మిగతా మండలాలను కొన్ని కరీంనగర్ జిల్లాలోనూ మరికొన్ని మండలాలను వరంగల్ జిల్లాలోనూ చేర్చి చీలికలు పేలికలుగా మార్చారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితిలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలు ప్రజలు తమ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళానుకుంటే కొసాగిన కార్యాలయాలకు చెందిన అధికారుల కార్యాలయాలు సంగారెడ్డి ప్రాంతంలో ఉండటం మూలానా అక్కడికి వెళ్ళేందుకు తీవ్ర ఇక్కట్లకు గురికావాలసి వస్తోందని ఆవేదన



హుస్నాబాద్‌లో మంత్రి పొన్నంను కలుసుకున్న గిరిజనసంఘాల నాయకులు భీమాసాహెబ్

వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు హామలు ఇచ్చిటన్లుగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా దృష్టిసారించి ఈ మూడు ముక్కలను కలపాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు గుగులోతు శివరాజ్‌నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు భాస్కర్‌నాయక్, తిరుపతి, లక్‌పతినాయక్, ఇస్లావత్ రవిందర్‌నాయక్, రాజునాయక్, రవిందర్‌నాయక్, దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం అవాస్తవం



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు

**-మున్సిపల్ చైర్మన్‌పై అవినీతిపై చర్చకు సిద్దం**
**-అవినీతి నిరూపించకుంటే జైలుకు సిద్ధమా..**
**-కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ సవాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెడుతున్నట్లు మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యాలు అవాస్తవమని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అర్థం, పర్థం లేకుండా కాంగ్రెస్ నాయకులు తప్పుడు అరోపణలు చేస్తూ ప్రజల దృష్టి మార్చలే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టే అవసరం తమకు లేదన్నారు. బిఅర్ఎస్ అధికారంలో లేని సమయంలో సైతం సిద్దిపేట మున్సిపల్ పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో గులాబీ జెండా ఎగరవేశామని గుర్తు చేశారు. ప్రభుత్వంతో పార్టీలతో సంబంధం లేకుండా మాజీ మంత్రి హరీష్‌రావు సిద్దిపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టిస్తామని తమతో 20 మందికి పైగా కౌన్సిలర్లు టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యాలలో ఎలాంటి నిజం లేదన్నారు. అసత్యపు ప్రచారాలు చేసి అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేసే వరకు వెంట పడుతామని హెచ్చరించారు. తామంతా మాజీ మంత్రి హరీష్‌రావు నాయకత్వంలోనే ముందుకు సాగుతామన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త రాజనర్సు పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు చేసిన అరోపణలు తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ చైర్మన్ భర్త రాజనర్సు ఎక్కడ ఏనాడు ఎలాంటి అవినీతికి పాల్పడ లేదన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త అవినీతి అరోపణలు నిరూపించాలని లేదంటే జైలుకు వెళ్లడానికి సిద్దంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, లక్ష్మణ్, గ్యాదరి రవి, సాయి ఈశ్వర్‌గౌడ్, నాయిని చంద్రం, విఠోభ, నాగరాజు, అరవింద్‌రెడ్డి, మల్లికార్జున్, యోగి, సతీష్, వినోద్‌గౌడ్, పార్టీ నాయకులు సత్తయ్య, అత్తర్‌పటేల్, వరాల సురేష్, మోహిజ్, వజీర్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్ధకత



శ్రీరాముని అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న దృశ్యం

**-కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్**

**పెద్దశంకరంపేట, జనవరి6 ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్ధకత లభిస్తుందని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, దేవిదాస్ మహారాజ్‌లు అన్నారు. శనివారం పెద్దశంకరంపేట పట్టణంలోని రామాలయంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామాలయం నుండి భవాని మందిరం వరకు ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఘన భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంతో పాటు ప్రతి ఒక్కరూ మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జనవరి 22వ తేదీన జరుగుతుందని, ఆ రోజు సాయంత్రం ప్రతి ఇంటిలో 5 శ్రీరామ జ్యోతులను వెలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, రామాలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, కోశాధికారి కందుకూరి రవీందర్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర బాధ్యులు సీతారామారావు, దాదిగారి గంగాధర్, అన్నారం సత్యనారాయణ, సర్వేశ్వర్, నరసింహులుచారి, సంతోష్ కుమార్, రవి వర్మ, సతీష్‌గౌడ్, సర్వేశ్వర్, వీరప్ప, జైహింద్‌రెడ్డిలతో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుంది

**సిద్దిపేట రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం పండగలా కొనసాగిందని పిసిసి సభ్యులు గంప మహేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహ్మారెడ్డిలు అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీల హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. ప్రజా పాలనలో అర్హులైన పేదల నుంచి పెద్ద యెత్తున్న దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలో అధికారులు సైతం ఎంతో కృషి చేశారని అభినందించారు. ప్రజలు ఎన్నో అశలు అకాంక్షలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చారని వారి అశలకు అనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి, అత్యంత అనుభవజ్ఞులైన మంత్రి వర్గంతో కలిసి అరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన మూడు రోజుల్లో అరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అధ్వర్యంలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గత 10 యేండ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఒక్కరికి అండగా ఉంటామని సిఎంరేవంత్‌రెడ్డి, మంత్రులు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కలీం, దాస అంజయ్య, రాజ్ బహుదూర్‌రెడ్డి షాబొద్దిన్, మహిపాల్‌రెడ్డి, కొడారి మల్లారెడ్డి, హర్షద్, బిక్షపతి, సీతాబాలు, మల్లేశం, మెరుగు రాజు, సాయి శివ, కృష్ణారెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం జాబితాలో అనర్హులను తొలగించాలి

**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వినతి**

**గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త):** డబుల్ బెడ్‌రూం ఇండ్ల జాబితాలో అనర్హుల పేర్లు తొలగించి అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేయాలని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూం సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ గతంలో గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వం ఎంపిక చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల జాబితాలో అనేక మంది అనర్హుల పేర్లు వచ్చాయని, వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సొంత ఇళ్ళ స్థలాలు కలిగిన వారికి, సొంత ఇళ్ళపై ఆదాయం వస్తున్న వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు వచ్చాయని, సమగ్ర సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇట్టి విషయంపై పలు దఫాలుగా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇల్లులేని పేదలకు మాత్రమే కేటాయించాలని, గత 30 సంవత్సరాలుగా గజ్వేల్ పట్టణంలో కిరాయి ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని అన్నారు. ఒంటరి మహిళలు, ఆటో డ్రైవర్లు, కార్మికులు పెరుగుతున్న ధరలతో కుటుంబాన్ని పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని సమగ్ర సర్వే నిర్వహించి ఇండ్లులేని నిరుపేదలను ఆదుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2300 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌తో చర్చించి ఇల్లులేని పేదలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నర్సింలు, పద్మ, కవిత, అనిత, లక్ష్మి, మహేందర్, శివ, సంపత్, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నర్సారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సందబోయిన ఎల్లయ్య

## మురళీయాదవ్ పై చేసిన ఆరోపణలు అవాస్తవం

**-బిజెపి కౌన్సిలర్‌లు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి కౌన్సిలర్‌లు తదితరులు

**నర్సాపూర్, జనవరి 6. ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ పై టిఆర్ఎస్ కౌన్సిలర్ లు చేసిన ఆరోపణలు అవాస్తవమని బిజెపి కౌన్సిలర్ లు తీవ్రంగా ఖండించారు. శనివారం వారు నర్సాపూర్‌మున్సిఫల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ లు గోద రాజెందర్, బుచ్చేష్‌యాదవ్, సంగసాని సురేశ్, ఎరుకలి యాదగిరి. లత రమేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షుల ఆంజనేయులుగౌడ్ లు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాన్ని అభివృద్ధి చేయకపోతే 25 సంవత్సరాలుగా మురళీ యాదవ్‌ను పట్టణ ప్రజలు ఎలా ఆదరిస్తారో చెప్పాలన్నారు. మురళీ యాదవ్ టిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలోఎందుకు ఆరోపణలు చేయలేదని పేర్కొంటు బిజెపి పార్టీలోకి వచ్చిన తర్వాత ఈవిదంగా అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. టిఆర్ఎస్ కౌన్సిలర్ లు ఇటువంటి ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు గోద రాజెందర్, బుచ్చేష్‌యాదవ్, సంగసాని సురేశ్, ఎరుకలి యాదగిరి. లత రమేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లతో పాటు నాగేశ్‌గౌడ్, చంద్రయ్య, బోర్‌వెల్ రామిరెడ్డి, దేవేందర్‌యాదవ్, కిషన్‌నాయక్, రియాజ్, నాగేశ్, రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

**- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి**



పిఆర్‌టియు జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఈవో తదితరులు

**సిద్దిపేట జనవరి 6, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలో శనివారం పిఆర్‌టియు జిల్లాశాఖ 2024 టేబుల్ క్యాలెండర్‌ను పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈయేడు పదో తరగతితో పాటు అన్ని తరగతుల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిధర్ శర్మ, మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేసే సంఘం పిఆర్‌టియు అన్నారు. నూతన ప్రభుత్వంలో విద్యారంగ సమస్యలన్నీ పరిష్కారం కావాలని ప్రభుత్వ విద్యారంగానికి కొత్త ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు రామస్వామి, వంగ మహేందర్‌రెడ్డి, పంతం వెంకటరాజం, అస లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, రామచంద్రారెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, కేవీఎన్‌రెడ్డి, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, కనకారెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు



నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయంలో వెంచర్ పై ఫిర్యాధు చేస్తున్న బిజెపి నాయకులు సురేశ్, ఆంజనేయులుగౌడ్ లు

**నర్సాపూర్, జనవరి 6. ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమంగా వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారని వెంటనే ఆ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బిజెపి పార్టీ కౌన్సిలర్ సంగసాని సురేశ్. బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ లు నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయంలో మేనేజర్ మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ను ఏర్పాటు చేసి ప్లాట్లను అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. అదేవిదంగా ఆ వెంచర్ లో ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉందని వారు తెలిపారు. అక్రమ వెంచర్ ను ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు కమీషనర్ కు ఇచ్చిన ఫిర్యాధు లో పేర్కొన్నారు.

## ప్రతి ఇంటిపై హనుమాన్ జెండా ఎగరాలి

**-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**



వెంకటేశ్వరాలయం వద్ద మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం కాషాయ రంగు హనుమాన్ జెండా పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభాన్ని పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటింటికి హనుమాన్ జెండాను అందించాలనే లక్ష్యంతో శ్రీ వెంకటేశ్వరాలయ చైర్మన్ బుక్క రమేష్ ఆధ్వర్యంలో శనివారం కాషాయ జెండాలకు ఆలయ అర్చకుడు శేషం శ్రీనివాసచార్యులు, నందు పంతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశంలు హాజరై మాట్లాడుతూ సీతారామచంద్రుల ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని, అయోధ్య రామయ్య మందిరం ప్రారంభ తరుణం ఆసన్నమైందని, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిపై కాషాయం జెండా ఎగురవేయాలన్నారు. బుక్క రమేష్ కుటుంబసభ్యులకు దేవదేవుల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటూ హిందువులు ప్రతి ఒక్కరూ ఇంటిపై కాషాయ రంగు హనుమాన్ జెండా పెట్టాలని, అయోధ్య పూజిత అక్షింతలు శుభకార్యాలకు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. రామ మందిరం ప్రారంభం రోజు ప్రతి ఇంట్లో ఐదు దీపాలు వెలిగించుకోవాలని, ప్రతి దేవాలయంలో ఉదయం నుండి రాత్రి వరకు పూజలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలిశాల లింగం, ఆకుల నరేష్‌బాబు, నంగునూరి సత్యనారాయణ, తుమ్మ నర్సింలు, ఉప్పల మధుసూదన్, నాగుముదిరాజ్, నర్సింహ్మారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కేంద్రాలను తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్



ఎర్రవల్లిలో ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

**గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త):**
గత ఐదు రోజుల నుండి అభయహస్తం కార్యక్రమంలో భాగంగా ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లి, సింగారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలను శనివారం చివరి రోజు సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు దరఖాస్తు పెట్టిన ఫారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ఎవరైనా దరఖాస్తు పెట్టుకోని వారు ఉంటే తహసీల్దార్ లేదా ఎంపిడిఓ కార్యాలయాలలో దరఖాస్తు పెట్టుకోవచ్చని తెలిపారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**మిరుదొడ్డి, జనవరి 6, ప్రభాతవార్త :**
అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు.